


# కరపత్రం


SINCE 2014

బుధవారం అక్టోబర్ 23 2024 | సంపుటి :0 | సంచిక : 15 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు: 4

# మద్యం ఆదాయ మత్తులో ప్రభుత్వాలు !

**ఉమ్మడి ఎపిలోని రెండు తెలుగు రాష్ట్రల్లో ఏ పార్టీ అధికారంలో ఉన్నా మద్యాన్ని ఆదాయంగా చూస్తున్నా యే తప్ప..మరోటి కాదు.**
**మద్య నిషేధంతో ప్రజలకు మేలు చేసే ఆలోచనలు తేకుండా పోతున్నాయి.**
**తమ ఎన్నికల హామీల అమలు, రాష్ట్రన్ని నడిపేందుకు మద్యం ప్రధాన ఆదాయవనరుగా మారింది.**
**ఈక్రమంలో మద్య నిషేధం కావచ్చు..పరిమిత మద్యం విధానం కావచ్చు..అమలు కావడం లేదు.**

మద్యంతో సంసారాలు గుల్ల అవుతున్నాయి. ప్రజలు తాగుడుకు బానిసలు అవుతున్నారు. ఇవేవీ ప్రభుత్వం ఆలోచించ డం లేదు. ముఖ్యంగా యువత గుట్కా, మద్యం, మత్తు పదార్థాలు, గంజాయి వంటి వాటికి బానిసలు అవుతున్నారు. దీనినుంచి బయటపడే ఆలోచన చేయడం లేదు. నిజానికి మద్యాన్ని నియంత్రించాలి.అందరికీ అందుబాటు లో ఉంచకుండా చూడాలి. తాగుడు వల్ల కుటుంబాలు సర్వ నాశనం అవుతాయని, నేరాలు పెరుగు తాయని, ముఖ్యంగా మహిళలపై హింస పెచ్చరిల్లుతుందని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. నేపథ్యంలోనే మద్యనిషేధం, మద్యంపై నియంత్రణ వంటి డిమాండ్లు ముందుకొచ్చాయి. మనకున్న సామాజిక, ఆర్థిక పరిస్థితులరీత్యా ఇలాంటి సమాజ, కుటుంబ శ్రేయస్సుకు దోహదపడే మద్యం విధానాన్ని అనుసరించాలి. ఆదాయాన్ని పెంచుకోవటానికో, మద్యం ప్రియులను సంతృప్తిపరచటానికో, అనుయా యుల ఆదాయ వృద్ధికో మద్యం పాలసీ ఉండరాదు. కుటుంబ పోషణకే చాలీచాలని ఆదాయాలతో సతమతమవుతున్న కోట్లాదిమంది పేదలూ, సామాన్యులూ ఉన్న సమాజం మనది. అలాంటి కుటుంబాలు మరింతగా దిగజారిపోకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే! మద్యపానాన్ని నిరుత్సాహపరిచే దీర్ఘకాలిక ప్రణాళికతో ముందుకు సాగాలి. కానీ అలా జరగడం లేదు. గంజాయి, మత్తు పదార్థాలను అరికట్టే క్రమంలో మద్యం నియంత్రణపైనా ప్రభుత్వాలు దృష్టి పెట్టాలి. దీనిని ఆదాయంగా చూడకుండా ప్రజల జీవితాలను గుల్ల చేసేదిగా చూడాలి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత ఐదేళ్లు పాలించిన జగన్ మద్యాన్ని సొంత ఆదాయవనరుగా చేసుకుని చీప్ లిక్కర్ అమ్మకాలతో వేలకోట్లు దండుకున్నారని విపక్ష టిడిపి, బిజెపిలు ఆరోపించాయి. మద్యం కొత్త బ్రాండ్లు వచ్చాయి. ఆదాయం దండిగా పెరిగింది. కానీ అభివృద్ధి మాత్రం జరగలేదు. ఇలా చేయడం ఎంతవరకు సమంజసమో ఆలోచించాలి. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వంలో కూడా మద్యనిషేధమో లేదా పాక్షిక నిషేధమో ఎజెండాగ లేకుండా పోయింది. ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన నూతన మద్య విధానం తాగుడును మరింత ప్రోత్సహించేదిగా ఉండడం ఆందోళన కరం. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని నాణ్యమైన మద్యాన్ని, నాణ్యమైన విధానాన్ని తీసుకొస్తామని ఈ సందర్భంగా మంత్రులు చేసిన ప్రకటనలో నిజాయితీ కనిపించడం లేదు. నాణ్యత మాటల్లోనే కానీ, విధానంలో కనపడలేదు. పాత సిండికేట్ విధానాన్ని ఈ కొత్త పాలసీ మళ్లీ తెర మీదికి తెచ్చే



# ఇసుకలో దళారీ రాజ్యం

**నిర్మాణాలపై ఇసుక ధరల ప్రభావం**
**అడిగినంత ఇవ్వనిదే కదలని లారీలు**
**రీచ్ నుంచి నగరానికి చేరే వరకు తడిసి మోపెడు**



కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినా...తెలంగాణలో ఇసుక విధానంలో మార్పు రాలేదు. దోచుకున్నవాడికి దోచుకున్నంత అన్న చందంగా ఇసుకను ఎత్తి పోస్తున్నారు. రీచ్ మొదలు ఎత్తి అమ్మనే వరకు వివిధ స్టేజీల్లో దళారులు దందాలు సాగిస్తున్నారు. అందినకాడికి దోచుకుంటున్నారు. దీంతో కొనుగోలు దారుపై భారం పెరుగుతోంది. నిర్మాణ రంగంపైనా ప్రభావం పడుతోంది. మరోవైపు ఇసుకరీచ్‌ల వద్ద కాంట్రాక్టర్‌లు లారీల నుంచి అధికంగా వసూలు చేస్తున్నారు.

# అమిత్‌షాకు శుభాకాంక్షల వెల్లువ

**•62వ ఏట అడుగిడిన హోంమంత్రి**
**•మోడీతో విడదీయరాని బంధం ఏర్పాటు**



బీజేపీ అపర చాణక్యుడిగాకేంద్ర హోంమంత్రి అమిత్ షా 60వ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సహా పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయనను అభినందిస్తూ సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధాని మోడీ అమిత్ షా బంధం కారణంగా ప్రతి ఒక్కొ అభినందనలు తెలుపుతున్నారు. గుజరాత్‌కు చెందిన అమిత్ షా 1964 అక్టోబర్ 22న ముంబైలో జన్మించారు. అతను గుజరాతీ వ్యాపారి కుటుంబానికి చెందినవాడు. షా మెహసానాలో విద్యాభ్యాసం పూర్తి చేసిన తర్వాత బయోకెమిస్ట్రీ చదవడానికి అహ్మదాబాద్ వచ్చాడు. షా ఇక్కడ నుండి బయోకెమిస్ట్రీలో డిగ్రీ పూర్తి చేసాడు. అతని వ్యాపారంలో తన తండ్రికి కూడా సహాయం చేశాడు.

2 లో

## ఎవరో దుండగులు మా ర్యాలీలో చొరబడి కుట్ర చేశారు: ఈటల రాజేందర్

**ఎవరో దుండగులు తమ ర్యాలీలో చొరబడి కుట్ర చేశారని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆరోపించారు.**



హైదరాబాద్: ఎవరో దుండగులు తమ ర్యాలీలో చొరబడి కుట్ర చేశారని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆరోపించారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "ఇటీవల సికింద్రాబాద్‌లో ప్రశాంత వాతావరణంలో ర్యాలీ నిర్వహించాం. భాజపా కార్యకర్తల ముసుగులో కొందరు చేరి రాళ్లు, చెప్పులు విసిరారు.

# మూడేండ్ల పాటు నిర్వహణ బాధ్యత

**•పనితీరు బాగుంటే మరో రెండేళ్ల పెంపు**
**•ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర సర్కారు**
**•ఈ నెల 29తో ముగియనున్న ప్రస్తుత సంస్థ గడువు**
**•ఈ నెల 25న సెక్రటేరియట్ లో జాయింట్ మీటింగ్**




ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యతలను కేంద్ర ప్రభుత్వ సంస్థ నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ ఎన్ఐసీకి రాష్ట్ర ప్రభుత్వం అప్పగించింది. ఈ మేరకు మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోని వ్యవసాయ భూముల లావాదేవీల అంశాన్ని మూడేండ్ల పాటు నిర్వహించాలని సూచించింది. పనితీరు బాగుంటే మరో రెండేండ్లు పెంచుతామని ఉత్తర్వుల్లో వివరించింది. బీఆర్ఎస్ ప్రభుత్వం 2020 అక్టోబర్ 29న ధరణి పోర్టల్‌ను అందుబాటులోకి తెచ్చింది. నిర్వహణ బాధ్యతను టెర్రా సీఐఎస్ టెక్నాలజీస్ లిమిటెడ్ కంపెనీకి అప్పగించింది. వ్యవసాయ భూముల అమ్మకం,

2 లో

## సౌమ్యనాథ ఆలయం బహు ప్రాచుర్యం

**ఇక్కడి ఆలయం చేపపై అనేక కథనాలు**
**కలియుగాంతానికి ఇదే ముఖ్యమని ప్రచారం**



యుగాంతం గురించి బ్రహ్మంగారు కాలజ్ఞానంలో తెలుపుతుంది. మరి కొన్ని పురాణాలూ యుగాంతం గురించి చెబుతూనే వచ్చాయి. ఐతే యుగంతాం గురించి సౌమ్యనాథ స్వామి ఆలయంలోని చేప కూడా చెబుతుంది.

2 లో

## రష్యాలో బ్రిక్స్ దేశాల సదస్సు

**రష్యాకు చేరుకున్న ప్రధాని మోడీ**




2 లో

## కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి వ్యాఖ్యలపై స్పందించిన కేటీఆర్



హైదరాబాద్: తెలంగాణలో శాంతిభద్రతలు లేవని గత కొన్ని నెలలుగా అందరూ చెబుతున్న మాటనే ఇవాళ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అంటున్నారని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. జగిత్యాలలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఆయన 'ఎక్స్' వేదికగా స్పందించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రానికి పూర్తి స్థాయి హెూంమంత్రి లేకపోగా.. పోలీసులు రాజకీయ వ్యవహారాల్లో పూర్తిగా బిజీగా ఉండటంతో శాంతి భద్రతల అమలు కుంటుపడిందని కేటీఆర్ ఆరోపించారు. రాజకీయ పెద్దలు ఇకనైనా విజ్ఞతతో ఆలోచిస్తారని అనుకుంటున్నట్లు తెలిపారు. శాంతి, సామరస్యాన్ని కాపాడే ప్రాథమిక పనిపై దృష్టి సారించేలా సమర్థులైన పోలీసులు అధికారులకు స్వేచ్ఛ ఇస్తారని ఆశిస్తున్నట్లు కేటీఆర్ పేర్కొన్నారు.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
బుధవారం అక్టోబర్ 23 2024

# ఇసుకలో దళారీ రాజ్యం

మొదటిపేజీ తరువాయి

అక్కడ పనిచేసే పిఓలు సైతం ముక్కుపిండి మరీ వసూళ్లు చేస్తున్నారు. ఒక్కో లారీకి ఇసుకను ఎత్తడానికి అదనంగా రూ.6 వేలు లారీల యజమానులు ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని, దీనివల్ల ఇసుకను అధిక ధరకు అమ్మాల్సి వస్తుందని లారీల యజమానులు వాపోతున్నారు. ఇసుక, సిమెంట్ ధరలతో నిర్మాణ ధరల్లో కూడా భారీ పెరుగుదల కనిపిస్తోంది. దీంతో రియల్ ఎస్టేట్ రంగంపైనా తీవ్ర ప్రభావం చూపుతోంది. ఇసుకలో తలా ఓ చేయి వేసి దోచుకోవడంతో కొనుగోలు ధర రెట్టింపు అవుతోంది. ఇప్పటికే ఈ విషయమై టిజిఎండిసి అధికారులకు ఫిర్యాదు చేశామని వారు పేర్కొంటున్నారు. అయితే అక్రమాలపై ఫిర్యాదులు అందినా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఇసుక రీచ్‌ల వద్ద జరిగే దోపిడీతో తాము ఇబ్బందులు పడుతున్నామని లారీల యజమానులు వాపోతున్నారు. భద్రాద్రికొత్తగూడెం, ములుగు, పెద్దపల్లి, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, భద్రాచలం, మంచిర్యాలలో ఈ దందా అధికంగా జరుగుతుందని లారీల యజమానులు వాపోతున్నారు. ఇసుక కోసం లారీల యజమానులు ఇసుక డిడిలను ఆన్‌లైన్‌లో కొనుగోలు చేస్తారు. 35 టన్నుల ఇసుకకు ప్రభుత్వానికి డిడిల రూపంలో రూ. 14,400లు, 32 టన్నుల ఇసుకకు రూ.13,100లు, 26 టన్నుల ఇసుకకు రూ.11,500లను లారీల యజమానులు చెల్లిస్తారు. అయితే ఇసుక డిడిలను కొనుగోలు చేసినప్పుడు ఏ రీచ్‌కు వెళ్లాలన్నది టిజిఎండిసి ఆ డిడిల్లో సూచిస్తుంది. ఆ డిడిలను తీసుకొని ఇసుక రీచ్‌ల వద్దకు లారీల యజమానులు వెళ్లినప్పుడు అక్కడ అదనంగా రూ.6 నుంచి రూ. 10 వేలు చెల్లిస్తేనే లారీల్లోకి ఇసుకను ఎత్తడం విశేషం. ఇలా అదనంగా డబ్బులను వసూళ్లు చేయడంతో ఒక్కో లారీ ఇసుకకు రీచ్‌ల నుంచి హైదరాబాద్‌కు తీసుకురావడానికి డీజిల్‌తో కలిపి రూ.25 నుంచి రూ.30 వేలు ఖర్చు అవుతుందని దీనివల్ల ఎక్కువ ధరకు ఇసుకను అమ్మాల్సి వస్తుందని లారీల యజమానులు వాపోతున్నారు. ఇదంతా నిర్మాణ ఖర్చు పెరగడానికి కారణం అవుతోంది. దీంతోపాటు భద్రాద్రికొత్తగూడెం, ములుగు, పెద్దపల్లి, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, భద్రాచలం, మంచిర్యాలతో పాటు మరికొన్ని రీచ్‌ల్లో కాంట్రాక్టర్‌లు, పిఓలు ఎక్స్‌ట్రా బకెట్ పేరుతో ఒక్కో బకెట్‌కు రూ.2 వేలు తీసుకుంటున్నారని, ఇది వద్దంటే ఇసుకను లారీల్లో వేయడానికి వారు ముందుకు రావడం లేదని లారీల యజమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మాములుగా 35 టన్నుల ఇసుకకు ప్రభుత్వానికి డిడిల రూపంలో రూ.14,400లు చెల్లించి రీచ్‌ల వద్దకు వచ్చినప్పుడు లారీల్లోకి ఇసుకను ఎత్తడానికి సపరేట్‌గా రూ. 4వేలు, పట్టాదారుడికి రూ.1,000లు, జేసిబితో ఇసుకను ఎత్తినందుకు రూ.500లు, సీరియల్ నెంబర్ రాసినందుకు రూ.100, కాంటకు రూ.100, వే బిల్లుకు రూ.100ను లారీల యజమానులు చెల్లిస్తున్నారు. వీటితో పాటు అదనంగా ప్రతి లారీలో రెండు నుంచి మూడు బకెట్‌ల ఇసుకను ఒక్కో బకెట్ ఇసుకకు రూ. 2 వేలు మూడు బకెట్‌లను రూ.6 వేలను కచ్చితంగా చెల్లిస్తేనే లారీలను ఆ రీచ్‌ల నుంచి కాంట్రాక్టర్ బయటకు పంపిస్తున్నారు. యితే కాంట్రాక్టర్‌లు, పిఓలు అదనపు బకెట్‌ల పేరుతో తమను వేధిస్తున్నారని దీనివల్ల ఆర్‌టిఓలు, పోలీసులు అధికలోడ్‌తో వెళ్లే తమ లారీలను సీజ్ చేస్తున్నారని లారీల యజమానులు వాపోతున్నారు. దీంతోపాటు ప్రతిరీచ్‌ల వద్ద పనిచేసే పిఓలు ప్రతిరోజులు లక్ష రూపాయల వరకు సంపాదిస్తున్నారని వారి చెప్పింది వినకుంటే స్థానికంగా తమ లారీలను తిరగనివ్వడం లేదని లారీల యజమానులు వాపోతున్నారు. ఇప్పటికే పలు రీచ్‌ల వద్ద ఉన్న పిఓలపై టిజిఎండిసి ఫిర్యాదులు అందుతున్న చర్యలు చేపట్టడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. దళారీ వ్యవస్థను అరికట్టాలని కోరతున్నారు.

# మూడేండ్ల పాటు నిర్వహణ బాధ్యత

మొదటిపేజీ తరువాయి

కొనుగోళ్లు అన్నీ ధరని పోర్టల్ ద్వారానే కొనసాగుతున్నాయి. ఈ పోర్టల్ లో ప్రస్తుతం 35 రకాల మాడ్యుల్స్ అందుబాటులో ఉన్నాయి. ప్రతి సమస్యకు ఇందుకు సంబంధించి రిజిస్ట్రేషన్ ఫీజులను ధరణి పోర్టల్ ఆన్?లైన్?లోనే వసూలవుతున్నాయి. భూ సమస్యల పరిష్కారానికి ఒక్కో అప్లికేషన్‌కు వెయ్యి రూపాయల చొప్పున వసూలు చేస్తున్నారు. ఇప్పటి దాకా మొత్తం సుమారు 40 లక్షల లావాదేవీలు అయినట్లు సమాచారం. ప్రాథమిక సమాచారం నమోదులో జరిగిన అలసత్వం కారణంగా రైతులు అనేక ఇబ్బందులు పడ్డారు. ఎప్పుడో కొనుగోలు చేసి సాగు చేసుకుంటున్న భూములకు, గతంలో అమ్మినవాళ్ల పేర్లు రావడం, కొన్నిచోట్ల పట్టా భూములు ప్రభుత్వ, అసైన్డ్? భూములుగా నమోదవడం గమనార్హం. విస్తీర్ణంలో హెచ్చు, తగ్గులు.. పట్టాభూమి అయినప్పటికీ నిషేధిత జాబితాలో ఉండటం కూడా సమస్యాత్మకంగా మారింది. పేర్లు తప్పుగా నమోదు కావడం, కొందరు భూము లు అసలు ధరణిలోనే నమోదు గాకపోవడం గమనార్హం. ఈ నేపథ్యంలో గ్రామాల్లో భూ వివాదాలు పెరిగిపోయాయి. వాటిని పరిష్కరించేందుకు ధరణి పోర్టల్ ను సమూలంగా ప్రక్షాళన చేస్తామని ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. అధికారంలోకి రాగానే ధరణి ప్రక్షాళన కోసం సబ్ కమిటీ వేసి విచారణ చేపట్టింది. కాంగ్రెస్ సీనియర్ నేత ఎం.కోదండరెడ్డి, రిటైర్డ్ ఐఏఎస్ పీటర్ అడ్వొకేట్ సునీల్, మాజీడిప్యూటీ కలెక్టర్ మధుసూదన్ సహా సీసీఎల్ఏ మెంబర్ కన్వీనర్ ధరణీ కమిటీలో సభ్యులు. ధరణీ సమస్యలు, పరిష్కారాలపై ఈ కమిటీ అధ్యయనం చేసింది. ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యతను ఎన్ఐసీకి అప్పగిస్తున్న నేపథ్యంలో ఈ నెల 25న సెక్రటేరియట్ లో జాయింట్ మీటింగ్ నిర్వహించనున్నట్టు ప్రభుత్వం తెలిపింది. ఈ సమావేశానికి ప్రస్తుతం పోర్టల్ నిర్వహిస్తున్న టెర్రా సీఐఎస్ టెక్నాలజీస్ కంపెనీ ప్రతినిధులతో పాటు, నూతనంగా బాధ్యతలు నిర్వర్తించనున్న ఎన్ఐసీ అధికారులు, సాంకేతిక నిపుణులు, తెలంగాణ టెక్నాలజీ సర్వీసెస్ అధికారులు హాజరు కావాలని పేర్కొన్నది. ఆ రోజు ఉదయం 11 గంటలకు సచివాలయంలో గ్రౌండ్ ఫ్లోర్ లోని రూం నంబర్ 22లో ఈ జాయింట్ మీటింగ్ ఉంటుందని వివరించింది. టెరాసిస్ నుంచి ఎన్ఐసీకి అప్పగించడం ద్వారా దాదాపు కోటి రూపాయల నిర్వహణ భారం కూడా తగ్గుతుందని రెవెన్యూ అధికారులు భావిస్తున్నారు. అయితే ధరణి పోర్టల్‌కు చెందిన సాంకేతిక అంశాలను పూర్తి స్థాయిలో ఎన్ఐసీకి బదలాయించనున్నారు. నవంబరు 30వ తేదీ వరకు టెరాసిస్ సంస్థ సిబ్బంది ఎన్ఐసీకి సహకరిస్తారని రెవెన్యూ

# సౌమ్యనాథ ఆలయం బహు ప్రాచుర్యం

మొదటిపేజీ తరువాయి

స్వామివారి ఆలయంలో అంతర్ భాగంలో పైన ఒక రాతిపై చేప ఆకారాన్ని శిల్పంగా చెక్కారు. అక్కడ మత్స్య ఆకారాన్ని చెక్కడానికి పెద్ద చరిత్ర ఉంది. అక్కడి వేద పండితులు చెప్పే విషయాల ప్రకారం భవిష్యత్తులో భారీ వరదలతో ఈ ఆలయంలో లోపలికి నీరు చేరుకుంటుందని, ఆ నీరు ఈ చేపని తాకిన వెంటనే ఆ చేపకి ప్రాణం వచ్చి నీటిలో ఈదుతుందని పురాణాలు చెబుతున్నాయని వేదపండితులు అంటున్నారు. అప్పుడు ఈ కలియుగం అంతం అవుతుందని స్థల పురాణం చెప్తోందని అంటున్నారు. ఇంతకీ చేపకు జీవం వస్తుందా కలియుగం అంతం అవుతుందా అనేది శాస్త్రీయం. ఇది ఏమైనా కలియుగ అంతంపై అనేక పురాణాలు ఉన్నాయి అందులో ఇది ఒకటి. ఇదంతా అటుంచితే అన్నమయ్య జిల్లా నందలూరు మండల కేంద్రంలో సౌమ్యనాథస్వామి దేవాలయానికి బాగా ప్రాశస్త్యం ఉంది. 11వ శతాబ్దానికి చెందిన ఈ పురాతన దేవాలయం 10 ఎకరాల విస్తీర్ణం కలిగి 108 స్తంభాలతో నిర్మించబడింది. ఈ దేవాలయంలో 108 ప్రదక్షిణలు చేసి స్వామి వారిని మొక్కుకుంటే కోరిన కోర్కెలు తీరుస్తాడని భక్తుల విశ్వాసం. సౌమ్యనాథ స్వామి ఆలయానికి విశేష చరిత్ర ఉంది. ఈ ఆలయం స్థానిక ఇతిహాసాలు మరియు ఈ ప్రాంతంలోని ఆధ్యాత్మిక సంప్రదాయాలతో ముడిపడి ఉంది. ఆలయ వాస్తుకళకు ఆదరణ పొందిన చోళ రాజవంశ పాలనలో ఈ ఆలయం నిర్మించబడిందని నమ్ముతారు. శతాబ్దాలుగా ఈ ఆలయం విష్ణు భక్తులకు అతి ముఖ్యమైన ప్రదేశం. స్వామ్యనాథస్వామి ఆలయ నిర్మాణమే ఒక అద్భుతం సౌమ్యనాథుని గర్భగుడిలో ఎలాంటి దీపం లేకపోయినా మూలవిరాట్టు ఉదయం

నుండి సాయంత్రం వరకు దేదీప్యమానంగా వెలుగొందే విధంగా ఆలయ నిర్మాణం జరగడం ఇక్కడ ప్రత్యేకత. ఆలయంలో కొన్ని శాసనాలపై సూర్య చంద్ర చిహ్నాలు ఉన్నాయి. ఆలయ కుడ్యాలపై మత్స్య, సింహ తదితర చిహ్నాలు ఉన్నాయి. ఆలయంలోని శిల్ప కలలకు ఎంతో పురాతన చరిత్ర దాగి ఉంది. అంతే కాదు కలియుగం అంతానికి చేపకు సంబంధం కూడా ఉందంటారు.

# రష్యాలో బ్రిక్స్ దేశాల సదస్సు

మొదటిపేజీ తరువాయి

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల రష్యా పర్యటనకు బయల్దేరారు. రష్యాలోని కజాన్‌లో 16వ బ్రిక్స్ సమ్మిట్‌లో మోదీ పాల్గొంటారు. ఈ పర్యటనలో ప్రధాని బ్రిక్స్ సభ్య దేశాల అధినేతలతో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. బ్రిక్స్ ప్రారంభించిన కార్యక్రమాల పురోగతిని అంచనా వేయడంతోపాటు.. ప్రపంచాభివృద్ధి, భద్రతపై చర్చిస్తారు. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఇందులో పాల్గొంటారు. బ్రిక్స్‌కు భారత్ అధిక ప్రాధాన్యం ఇస్తోందని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. ఈ బ్రిక్స్

సదస్సులో పలువురు నేతలను కలుసుకుంటానని చెప్పారాయన. పలు అంశాలపై విస్తృతంగా చర్చ జరుగుతుందని మోదీ ట్వీట్‌లో తెలిపారు. ఈ పర్యటనలో ప్రధాని మోదీ బ్రిక్స్ సభ్య దేశాల అధినేతలతో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ తో ప్రత్యేకంగా భేటీ కానున్నారు. అంతేకాకుండా విడివిడిగా కూడా పలువురు నేతలను కలవనున్నట్లు తెలుస్తోంది.. ఈ సమ్మిట్ లో యుద్ధం సహా పలు కీలక అంశాలపై కూడా చర్చించనున్నట్లు తెలుస్తోంది. బ్రిక్స్ ప్రారంభించిన కార్యక్రమాల పురోగతిని అంచనా వేయడంతోపాటు.. ప్రపంచాభివృద్ధి, ఆర్థిక వృద్ధి, భద్రతపై చర్చించనున్నారు. ఈ క్రమంలో ప్రధాని మోదీ ప్రసంగంపై ఉత్కంఠ నెలకొంది. ప్రధాని మోదీ నాలుగు నెలల్లో రష్యా పర్యటనకు వెళ్లడం ఇది రెండోసారి. ఈ ఏడాది జులైలో మోదీ రష్యాలో పర్యటించారు. యుక్రెయిన్‌పై రష్యా దాడి తరువాత మాస్కోలో ప్రధాని తొలిసారి పర్యటించారు. రష్యాలోని భారత సంతతి ప్రజలతో ముఖాముఖిలో పాల్గొన్నారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ ఆహ్వానం మేరకు కజాన్ వేదికగా జరిగే 16వ బ్రిక్స్ సమ్మిట్‌లో మోదీ పాల్గొంటున్నారు.

2006లో బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా దేశాలు బ్రిక్ గ్రూపును ప్రారంభించాయి. 2010లో దక్షిణాఫ్రికా చేరిన తరువాత అది బ్రిక్స్‌గా మారింది. ఈ ఏడాది జనవరిలో ఈజిప్ట్, ఇథియోపియా, ఇరాన్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దేశాలు కూడా చేరాయి. దీంతో బ్రిక్స్ గ్రూపులో ఉన్న దేశాల సంఖ్య పదికి చేరింది.

# ఫ్రెండ్స్ వెలోర్ అసోసియేషన్

– ఎస్ ఆర్ శంకరన్ గారి జయంతి కార్యక్రమము

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి.**

22అక్టోబర్ ఉదయము గచ్చిబౌలి డివిజన్ పరిధిలో గల మండల విద్యాధికారి కార్యాలయము వెనుక ఉన్న భవిత సెంటర్ నందు శంకరన్ గారి జయంతి కార్యక్రమాన్ని ఫ్రెండ్స్ వెలోరే అసోసియేషన్ డైరెక్టర్ జిల్ మల్లేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందరరేగా శంకరన్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ భవిత సెంటర్ లో ఉన్న విద్యార్థులకు పండ్లు, బిస్కెట్లు మరియు స్టడీ మెటీరియల్స్ (నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్ళు, షార్ప్ నర్లు, ఎరేజర్లు మొదలగునవి) పంపిణీ చేసి తదనంతరం మాట్లాడుతూ " ఎస్. ఆర్. శంకరన్ గా ప్రసిద్ధిచెందిన సిరిగలత్తూర్ రామనాధన్ శంకరన్ తమిళనాడులోని తంజావూరు జిల్లా సిరిగలత్తూరు గ్రామంలో 1934 అక్టోబర్ 22న జన్మించారు. శంకరన్ తండ్రి రైల్వేగార్డుగా పనిచేసేవారు. తండ్రి ఉద్యోగరీత్యా వివిధ రాష్ట్రాలకు బదిలీ అయి వెళుతుండటంతో ఆయన చదువు వివిధ ప్రాంతాలలో కొనసాగింది. మద్రాసు లయోలా కళాశాలలో బి.కాం. (ఆనర్స్) చదివారు. మధురైలోని కళాశాలలో కొంతకాలం కామర్స్ లెక్చరర్‌గా పనిచేశారు. ఎస్.ఆర్. శంకరన్ గారు 1957 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి. నెల్లూరు జిల్లా కలెక్టరుగా, సాంఘిక సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శిగా, కేంద్ర గ్రామీణాభివ ృద్ధి శాఖ కార్యదర్శిగా, త్రిపుర రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పలు హోదాల్లో పనిచేసిన ఆయన 1992లో పదవీ విరమణ చేశారు. పెళ్ళి చేసుకుంటే పేదల కోసం పూర్తిగా పని చేయాలన్న ఆలోచనకు ఆటంకం కలుగుతుందని బ్రహ్మచారిగానే ఉండిపోయారు. సమైక్య ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంలో కార్యదర్శిగా, ముఖ్య



కార్యదర్శిగా పనిచేశారు. ఆయన సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం పద్మభూషణ్‌ను ప్రతిపాదించినా శంకరన్ తిరస్కరించారు. 1987లో నక్సల్స్ ఖైదీలను విడుదల చేయాలని కోరుతూ మావోయిస్టు పార్టీ (అప్పట్లో పీపుల్స్‌వార్) శంకరన్‌ను తూర్పుగోదావరి జిల్లాలో కిడ్నాప్ చేసింది. పేదలు, దళితుల తరఫున గట్టిగా వాదనను వినిపించేవారు. బొగ్గు గనులను జాతీయం చేయడంలోనూ, వెట్టి చాకిరీని నిర్మూలించడంలోనూ ఆయన కీలక పాత్ర పోషించారు. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల అభివ ృద్ధే ధ్యేయంగా పనిచేశారు. గ్రామీణాభివ ృద్ధి శాఖ కార్యదర్శిగా ఆహారహక్కు చట్టాన్ని అమల్లోకి తెచ్చారు. రాష్ట్రంలో పోలీసు ఎన్‌కౌంటర్లు, నక్సల్ ప్రతిహింసల కారణంగా నెలకొన్న పరిస్థితులతో కలత చెందిన ఆయన శాంతియుత వాతావరణం ఏర్పడేందుకు క ృషి చేశారు. 2004లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత జరిగిన శాంతి చర్చల్లో ప్రధాన భూమిక పోషించారు. దేశవ్యాప్తంగా ఐటీడీఏల ఏర్పాటులో ప్రముఖపాత్ర పోషించారు. ఆయన రాష్ట్ర ప్రభుత్వంలో పనిచేసిన కాలంలోనే ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం మార్గదర్శకాలు మరియు నిబంధనలను రూపొందించారు. ఎస్సీ, ఎస్టీ కార్పోరేషన్లకు ఊపిరి పోశారు. ఎస్సీ, ఎస్టీ జనాభా ప్రాతిపదికన దామాషా పద్ధతిలో రాష్ట్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించేందుకు ఎస్సీ ఉప ప్రణాళిక (ఎస్‌సీఎస్‌పీ), గిరిజన ఉప ప్రణాళికలకు (టీఎస్‌పీ) రూపకల్పన చేశారు.

సఫాయి కర్మచారి ఉద్యమానికి ముఖ్య నాయకుల్లో ఒకరుగా, తనకు వచ్చే పెన్షన్ డబ్బును దళిత విద్యార్థుల పైచదువుల కోసం వెచ్చించేవారు. వీధిబాలలు, వికలాంగులకు ఆశ్రమాలు నడిపే స్వఛరేద సంస్థలకు సహాయం చేసేవారు. ప్రజల వద్దకు పాలన అంటే ఎలా ఉంటుందో ఆచరణలో చూపించారు. వీరి సేవలకు గుర్తింపుగా నెల్లూరు జిల్లాలో శంకరపురం, శంకరన్ నగర్‌లు అనేకం ఉన్నాయి.

సాంఘిక సంక్షేమ కార్యదర్శిగా ఉన్న సమయంలో లేక్ వ్యూ గెస్ట్‌హౌస్‌లో ఉండేవారు. సచివాలయానికి నడిచి వచ్చేవారు. ఆయన మన రాష్ట్రంలో బడుగులకై స్థాపించిన ప్రత్యేక హాస్టళ్ళు, పాఠశాలలు కాలానుకూలంగా సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలుగా రూపాంతరం చెందాయి. ఆయన నీతి, నిజాయితీ, నిబద్ధతలు గల ఐఏఎస్ అధికారి మరియు సామాజిక కార్యకర్త. ఆయన జీవితం ఎందరికో ఆదర్శం. ఆయన సాంఘిక సంక్షేమానికి చేసిన సేవలకు గాను ఆనాటి రాష్ట్ర ప్రభుత్వం సాంఘిక సంక్షేమ కార్యాలయం ముందు ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. విగ్రహ ఆవిష్కరణ సత్కారం పొందిన ఏకైక ఐఏఎస్ అధికారి ఆయన. నేటి యువ అధికారులు ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని బాధ్యతాయుతంగా నీతి, నిజాయితీ, నిబద్ధతలతో ప్రజలకు సేవ చేసి సుపరిపాలనా దక్షులుగా నిలిచి ప్రజా అధికారులుగా జేజేలు అందుకోవాలిలి" అని కోరారు. ఈ కార్యక్రమంలో భవిత సెంటర్ అధ్యాపకురాలు మరియు ఫ్రెండ్స్ వెలోరే అసోసియేషన్ సభ్యులు వాణీసాంబశివరావు, శివరామక ృష్?, అమ్మయ్య చౌదరి, బాలన్న, క ృష్?, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం ఆదాయ మత్తులో ప్రభుత్వాలు !

మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వ దుకాణాల స్థానే ప్రయివేటు మద్యం షాపులను తీసుకురావడమంటేనే మద్యం అమ్మకాలను విచ్చలవిడిగా ప్రోత్సహించటం అవుతుంది. అధికార పార్టీకి చెందిన వారే పోటీపడి మద్యం దుకాణాలు దక్కించుకున్నారు. దీనిని సిఎం చంద్రబాబు కూడా అంగీకరించారు. మద్యం వ్యాపారులు సిండికేటుగా ఏర్పడి, పోటాపోటీగా అమ్మకాలను సాగించటానికి అవకాశం ఇచ్చినట్టవుతుంది. ఇలా వీధివీధినా మద్యం సులభంగా లభ్యం కావడం అనేది ఏ రకమైన అభివృద్ధి అన్నది ప్రబుత్వ పెద్దలు చెప్పాలి. ఇది ఓరకంగా ప్రజలను ఈ ఊబిలోకి లాగడమే తప్ప మరోటి కాదు. రెక్కాడితే కానీ డొక్కాడని వారు సంపాదించిన రోజువారీ కూలీని మద్యానికి తగలేస్తున్నారు. మద్యం ప్రియుల ఆరోగ్యాన్ని, కుటుంబ జీవనాన్ని నాశనం చేస్తుందే తప్ప ఆరోగ్యకర సమాజానికి బాటలు వేయడం లేదు. ఎన్నికల సమయంలో

మద్య నిషేధమూ, నియంత్రణ ప్రచారాస్త్రాలు అయితే, 2024 ఎన్నికల వేళ రాష్ట్రంలో నాణ్యమైన మద్యం దొరకటం లేదన్న మద్యం ప్రియుల ఫిర్యాదు ఒక ప్రచారాంశంగా మారింది. నాణ్యమైన మద్యం, బ్రాండెడ్ మద్యం, తక్కువ ధరకు మద్యం అన్న హామీలను స్వయంగా చంద్రబాబే వినిపించారు. అధికారంలోకి వచ్చాక మద్యం మీద కూడా శ్వేతపత్రం ప్రకటించి, జగన్ ప్రభుత్వం అనుసరించిన విధానం వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి రూ.18,860 కోట్ల మేర నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. జగన్ మద్య నిషేధం తీసుకొస్తామని చెప్పి మోసగించారని, నాణ్యత లేని మద్యం అమ్మి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడారంటూ ఘాటుగానే విమర్శించారు. ఈ క్రమంలో ఇప్పుడు మద్యం అమ్మకాలు పెంచాలి...ఆదాయం సమకూర్చుకోవాలన్న ధోరణిలో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు పనిచేస్తున్నాయి. మద్యం ధరలు కొంత మేర తగ్గించటం, అమ్మకాల సమయాన్ని రాత్రి 9 నుంచి 10 గంటలకు పొడిగించటం, దాదాపు 4 వేల ప్రయివేటు మద్యం షాపులను ఏర్పాటు చేయటం తాము కనుగొన్న పరిష్కారాలుగా కూటమి ప్రభుత్వం ప్రకటించింది. నిజానికి దేశంలోనే అత్యధికంగా తాగుతున్న పురుషులున్న తెలంగాణా రెండోస్థానంలో ఉండడం సిగ్గుచేటు. ఇప్పుడు ఎపిలో కూడా మద్యం ప్రియులు పెరిగి ప్రభుత్వానికి ఆదాయం కూడా పెరే ఛాన్స్ ఉంది. బ్రాండ్ మద్యాన్ని అంతటా అందుబాట్లోకి తేవటమే ఈ కొత్త పాలసీ ప్రధాన ఉద్దేశంగా కనిపిస్తోంది. మొత్తానికి మద్యం విధానం అన్నది ప్రభుత్వాల మనుగడకు అవసరం. ప్రధాన ఆదాయ వనరుగా మద్య ఆదాయం బలపడింది. అందుకే ప్రభుత్వాలు ప్రజల ఆరోగ్యాన్ని, ముఖ్యంగా కుటుంబాల స్థితిగతులను పట్టించు కోవడంలేదు. మద్యం దుకాణాలు పరిమిత సంఖ్యలో ఉండడం, వాటిని ప్రభుత్వమే నిర్వహించటం, పరిమిత వేళల్లో పనిచేయడం, డ్రై డే పాటించటం వంటివి మద్యపానంపై నియంత్రణకు దోహదపడతాయి. గుజరాత్ తరవాత బీహార్‌లో ఇప్పుడు మద్య నిషేధం అమలవుతోంది. గతంలో ఉమ్మడి ఎపి రాష్ట్రంలోనూ మద్య నిషేధం అమలయ్యింది. మహిళలు పెద్దఎత్తున ఉద్యమించి మద్యనిషేధాన్ని అమలు చేయించు కున్నారు. కానీ కొన్ని కేసులు చూపి చంద్రబాబు నాయుడు దాని దుంపతెంచాడు. ఇప్పుడేమో తక్కువ ధరకే మద్యం విక్రయాలు జరుగుతాయని ప్రభుత్వం చెబుతోంది. గత ఐదేళ్లుగా అందుబాటులో లేని డిజిటల్ పేమెంట్స్ సైతం చేయవచ్చు. దాంతో నగదు చెల్లింపు సమస్యకు చెక్ పెట్టింది కూటమి ప్రభుత్వం. నిబంధనలు కచ్చితంగా పాటించాలని, లేకపోతే చర్యలు తీసుకుంటామని మద్యం షాపు నిర్వాహకులను హెచ్చరించారు. మద్యం షాపులు గెలుచుకున్న వారు వచ్చే రెండేళ్లు నిర్వహణకు అనుమతి ఉంటుంది.

# అమిత్‌షాకు శుభాకాంక్షల వెల్లువ

మొదటిపేజీ తరువాయి

అహ్మదాబాద్‌లోని సహకార బ్యాంకుల్లో స్టాక్ బ్రోకర్‌గా కూడా పనిచేశాడు. అది 1995, గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో 182 స్థానాలకు గాను 121 స్థానాలను బీజేపీ గెలుచుకుంది. ఈ విజయంలో పార్టీ కార్యదర్శి నరేంద్ర మోదీ అవిశ్రాంత కృషికి ప్రతిఫలం లభించింది. సీనియర్ నేత కేశుభాయ్ పటేల్ ముఖ్యమంత్రి అయ్యారు. ముఖ్యమంత్రి పదవికి మరో పోటీదారు శంకర్ సింగ్ వాఘేలా ఈ నిర్ణయం నచ్చలేదు. ఎమ్మెల్యేల నుంచి భారీ మద్దతు ఉన్నప్పటికీ సీఎం, ఉప ముఖ్యమంత్రి కాలేకపోయారు. వాఘేలా తిరుగుబాటు చేశారు. పరిస్థితి చేయి దాటిపోవడంతో బీజేపీ కేంద్ర నాయకత్వం రంగంలోకి దిగింది. 1995లో నరేంద్రమోదీని గుజరాత్ నుంచి ఢిల్లీకి రీకాల్ చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ క్లిష్ట సమయంలో, పార్టీ హైకమాండ్ నుండి చాలా మంది సహచరుల వరకు అందరూ నరేంద్ర మోడీని విడిచిపెట్టినప్పటికీ, ఒక వ్యక్తి ఎల్లప్పుడూ ఆయనతో ఉన్నారు.. అయనే అమిత్ షా. అక్కడి నుంచి వారి స్నేహం మరింతగా పెరిగింది. సొహ్రాబుద్దీన్ బూటకపు ఎన్‌కౌంటర్ ఆరోపణల కారణంగా 2010లో అమిత్ షా మంత్రి పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. 2010 జూలై 25న సీబీఐ అరెస్టు చేసింది. దాదాపు మూడు నెలల పాటు జైలులో ఉండాల్సి వచ్చింది. షా జైలుకు వెళ్ళిన తరువాత, మోదీ అతనిని జైలు నుండి బయటకు తీసుకురావడానికి ప్రయత్నించారు. ఆ సమయంలో షా కుటుంబానికి మోదీ అండగా నిలిచారు. జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత కూడా అమిత్ షా గుజరాత్‌లో అడుగుపెట్టకుండా నిషేధం విధించారు. అయితే ఈ కేసులో అమిత్ షాకు క్లీన్ చిట్ లభించింది. ఈ రెండు ఘటనలు మోదీ, షా మధ్య స్నేహం బంధం బలపడింది. అప్పటినుంచి మోదీ సిఎం కావడంతో ఇక తిరుగులేకుండా పోయింది. ఇద్దరి మధ్య బంధం బలోపేతం అయ్యింది. గుజరాత్ నుంచి కేంద్రానికి ఇద్దరూ దిగుమతి అయ్యారు. మోడీతోపాటే కేబినేట్‌లో షా చోటు దక్కించుకున్నారు.

# ఎవరో దుండగులు మా ర్యాలీలో చొరబడి కుట్ర చేశారు: ఈటల రాజేందర్

మొదటిపేజీ తరువాయి

పారిపోతున్న వారిని పట్టుకుని మరీ పోలీసులు చితకబాదారు. కాషాయ పార్టీ ఎప్పుడూ ప్రజల రక్షణ, శాంతిని మాత్రమే కాంక్షిస్తుంది. ప్రతీకారం అనేది మా పార్టీలో ఉండదు. కాంగ్రెస్ పార్టీ పేరుకే లౌకికవాదం కానీ.. మతోన్మాదులను ప్రోత్సహిస్తోంది. కాంగ్రెస్ హయాంలో హైదరాబాద్‌లో అనేక సందర్భాల్లో బాంబులు పేలాయి. వందలాది మంది ప్రాణాలు కోల్పోయారు. కేంద్రంలో మోదీ సర్కార్ వచ్చాక ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపుతోంది" అని ఈటల అన్నారు.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
బుధవారం అక్టోబర్ 23 2024

# హరితహారం లో మొక్కలు నాటడం....

## కరెంట్ తీగలకు అడ్డుగా ఉన్నాయంటూ.. తొలగించడం....????

**- ఈ నిర్లక్ష్యానికి బాధ్యులు ఎవరు..???..**

**కరపత్రం ప్రతినిధి, వీణవంక, అక్టోబర్ 22.**
తెలంగాణ ప్రభుత్వంలో గత ప్రభుత్వం హరితహారం పథకంలో రోడ్డు కిరువైపులా , మొక్కలు నాటే కార్యక్రమాన్ని బృహత్తరంగా మొదలుపెట్టింది.కానీ, గ్రామ స్థాయి అధికారులు ఆలోచన లేకుండా, ముందు వచ్చే పరిణామాలను పసిగట్టకుండా , ఆ సమయం గడిస్తే చాలునట్టు, ఎక్కడ పడితే అక్కడే ఇష్టం వచ్చినట్లుగా మొక్కలు నాటి, అధికారుల మన్నలను పొందారు. కానీ, సమస్య అక్కడే మొదలైంది. చెట్లను నాటే కార్యక్రమంలో రోడ్డు కిరువైపులా చెట్లు నాటి, అధికారుల మన్నలను పొందారు. కానీ, అధికారుల నిర్లక్ష్యమో....?, క్రింది స్థాయి సిబ్బంది నిర్లక్ష్యమో...?,కానీ, ఒకరు మొక్క నాటితే, మరొకరికి నింద వస్తుందని గ్రహించలేకపోయారు. గ్రామపంచాయతీ అధికారులు మొక్కలు నాటితే, విద్యుత్ అధికారులు చెట్లను కొట్టే కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. విద్యుత్ అధికారులు నిరంతర విద్యుత్ సరఫరా కోసం , వేసవి నుండి వ్యవసాయ బావుల, గృహ అవసరాల నిమిత్తం రెండవ శనివారం విద్యుత్ లైన్ వెంట , లైన్ క్లియరెన్స్ కోసం



అడ్డు వస్తున్న చెట్లను, కొమ్మలను తొలగించడం జరుగుతుంది. కానీ, తప్పు చేసింది గ్రామ పంచాయతీ అధికారులు అయితే, చెట్లను తొలగిస్తే.. మీ మీద కేసులు పెడతామని..., ఒకవైపు బెదిరింపులు.. కరెంటు ఒక నిమిషం పోయిన మీరు సస్పెండ్ అవుతారని ప్రభుత్వం వార్నింగ్ ఇస్తున్న సందర్భంలో విద్యుత్ అధికారుల పరిస్థితి... ముందు చూస్తే గొయ్యి, వెనుక చూస్తే నూయి.. అన్న సందర్భంగా గోచరిస్తుంది.ముందు జాగ్రత్త లేకుండా విద్యుత్తు లైన్లో కింద మొక్కలను నాటిస్తుంది. గ్రామపంచాయతీ అధికారులే...?? ముమ్మాటికి తప్పు గ్రామపంచాయతీ అధికారులదే.. లేదా.. మొక్కలు నాటిన సిబ్బందిది అవుతుంది కానీ, మరెవరితో కాదు.. ప్రస్తుతం మండల కేంద్రంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా విద్యుత్తు లైన్లో కింద ఉన్న ఎన్నో చెట్లు తొలగించారు. కానీ, రెడ్డిపల్లి- శ్రీరాముల పేట గ్రామాల మధ్య కెనాల్ సమీపాన విద్యుత్ అధికారులు హరితహారం చెట్లను, మిషన్ తో కట్ చేయడం కలకలం రేపుతుంది. కొమ్మలను తొలగించాల్సిపోయి, ఏకంగా చెట్లు ఇగురు రాకుండా కట్ చేయడం జరిగింది. ఇప్పటికైనా వనమహోత్సవ కార్యక్రమంలో మొక్కలు నాటేటప్పుడు విద్యుత్ లైన్ లేని ప్రదేశాలలో నాటి, ప్రకృతిని కాపాడాలని, అలాగే విద్యుత్ సిబ్బంది చెట్లను తొలగించకుండా, అడ్డున్న కొమ్మలను తొలగించాలని మండల ప్రజలు, మేధావులు, పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు.

# రఘురాము శర్మకు వైద్య ఖర్చులకోసం నేనున్నానని ముందుకు వచ్చిన ఈటల రాజేందర్

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట అక్టోబర్ 22**
హైదరాబాదు లో కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని కి చెందిన పట్టణంలోని బాల ఆంజనేయ స్వామి దేవాలయంలో పూజారి గా పనిచేస్తున్న తులసి రఘురామ్ శర్మ తండ్రి తులసి రాజేంద్ర శర్మ ని వెంటబెట్టుకుని మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ కి తులసి రఘురాం శర్మ ఆరోగ్య పరిస్థితిని వివరించడం జరిగింది వారు వెంటనే స్పందించి ఫోన్లో హాస్పిటల్ యజమాన్యం తో మాట్లాడి వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్ తో మాట్లాడినాడు నా వంతు ఆర్థిక సహాయం కూడా చేస్తానని వారి



కుటుంబానికి ధైర్యం చెప్పాడు ఈ కార్యక్రమంలో తులసి రాజేందర్ శర్మ ,బీజేపీ నాయకులు ఉడుగుల మహేందర్, పొనగంటి రవికుమార్ (పీజేఆర్ )ఆకుల పోచయ్య, రావుల మహిపాల్, తదితరులు పాల్గొన్నారు

## గ్రూపు వన్ అభ్యర్థుల అత్యంత కీలక సమయంలో అండగా వైఎస్ఆర్



**కరపత్రం దినపత్రిక మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి.**
అక్టోబర్ 21నుండి ప్రారంభం అయిన గ్రూప్ వన్ పరీక్షల కొరకు హైదారాబాద్ కు తరలివచ్చిన అభ్యర్థులకు ఏనుగు సుదర్శన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో సౌకర్యాలను కల్పించడం జరిగింది....సంవత్సరాల తరబడి



అనునిత్యం పుస్తకాలతో కుస్తీ పట్టి రాష్ట్ర అత్యున్నత ఉద్యోగాల కొరకు సనద్ధమై 7 రోజుల పాటు సాగనున్న పరీక్ష సమయంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి హైదారాబాద్ లో పరీక్ష కొరకు వచ్చే అభ్యర్థులకు మళ్ళీ భోజనం,వసతి విషయంలో ఇబ్బందులు పడాల్సిన అవసరం లేకుండా ప్రశాంత వాతావరణంలో వారు పరీక్షలు రాసేలా ఘట్కేసర్ మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్ రెడ్డి గారు వైఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్ని వసతులు కల్పించి చదువులో కష్టం మీది మీకు కావాల్సిన అన్ని వసతులు కల్పించే బాధ్యత నాది అని ఆయన చేస్తున్న సహాయం పట్ల ముగ్ధులైన అభ్యర్థులు ఆయన సేవలను కొనియాడారు....

# గత ప్రభుత్వంలో రైస్ మిల్లర్ల మోసాలు...

**- రైతులను ఇబ్బందులకు గురి చేస్తే సహించేది లేదు...**
**- రైతు సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ధ్యేయం...**
**- ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ బోనస్ రైతులకు..**
**- ఎమ్మెల్యే సత్యనారాయణ....**

**కరపత్రం శంకరపట్నం అక్టోబర్ 22**
గత ప్రభుత్వంలో తెలంగాణలో రైస్ మిల్లర్లు, రైతులను మోసం చేసి, ధాన్యం దిగమింగి అనేక మోసాలకు పాల్పడినట్లు అధికారుల తనిఖీల్లో వెల్లట్ అవుతుందని, ఇప్పటికైనా రైస్ మిల్లర్లు తీరు మార్చుకోవాలని,తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వము ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతు సంక్షేమమే ధ్యేయంగా రైతులకు అండగా ఉండేందుకు రైతులకు ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలు అమలు చేసి నిధులు విడుదల చేస్తున్నాడని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మంగళవారం కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం



మండలంలోని తాడికల్, గద్దపాక, మెట్టుపల్లి ప్రాథమిక వ్యవసాయ సహాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను, కేశవపట్నం లో ఆరోగ్య ఉపకేంద్రం శంకుస్థాపన, మొలంగూర్ లో ఆరోగ్య ఉప కేంద్రం ప్రారంభం, మెట్ పల్లి లో ఓపెన్ జిమ్, పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై, శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శాసనసభకు 2023 డిసెంబర్ లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం రైతులకు అండగా నిలిచిందని, రైతు రుణమాఫీ రెండు లక్షల రూపాయలు వరకు మాఫీ చేసి, రైతులు పండించిన పంటలకు మద్దతు ధర అందజేయుటకు ప్రత్యేక చర్యలు తీసుకుందని రైతు శ్రేయస్సు కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని అన్నారు. గత ప్రభుత్వ హాయంలో ప్రభుత్వము కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని రైస్ మిల్లులకు దిగుమతి చేస్తే యజమానులు అవినీతి అక్రమాలకు పాల్పడినట్లు అధికారుల తనిఖీల్లో బట్టబయలు అవుతుందని సుమారుగా 25 వేల కోట్ల రూపాయల ధాన్యము రైస్ మిల్లర్లు అవినీతి చేసినట్లు అధికారుల లెక్కల్లో తేలిందని, సుమారుగా నాలుగు లక్షల మంది రైతులకు రైతుల రుణమాఫీ చేయడం జరిగిందని, గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి అక్రమాలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎలాంటి ఉపేక్ష ఉండదని ఇప్పటికైనా రైస్ మిల్లర్లు తమ తీరును మార్చుకొని రైతులకు అండగా ఉండాలని ఎమ్మెల్యే సత్యనారాయణ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ భక్తుల భాస్కర్, ఎంపీఓ కాసగోని భాస్కర్, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ చందు, శంకరపట్నం మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బసవయ్య గౌడ్, సింగిల్ విండో చైర్మన్లు సంజీవరెడ్డి, తిరుపతి రెడ్డి, మధుకర్ రెడ్డి, కొత్తగట్టు మచ్చ గిరింద్ర స్వామి దేవస్థానం చైర్మన్ ఉప్పుగల్లు మల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిలు గట్టు తిరుపతి గౌడ్, బండారి తిరుపతి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బొజ్జ చంద్రమౌళి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు నాంపల్లి తిరుపతి, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఎండిఇస్సాముద్దీన్, నాయకులు చీకట్లో కుమార్, రాయిని రమేష్, గొట్టే మధు, సంఘం సీఈవోలు శనిగరపు సదయ్య, పోలు వీరస్వామి, కొరిమి వేణుమాధవ్, శ్రీనివాస్, సంపత్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సభ్యులు, సిబ్బంది. కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గెల్లు లస్మయ్య కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత...



**- ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ...**

**కరపత్రం ప్రతినిధి, వీణవంక, అక్టోబర్ 22.**
వీణవంక మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన గెల్లు లస్మయ్య ఇటీవల అనారోగ్యంతో బాధపడుతుండగా, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ విషయం తెలుసుకుని, వైద్య ఖర్చుల నిమిత్తం మంగళవారం గ్రామ కాంగ్రెస్ నాయకులతో 40 వేల రూపాయల సీఎం రిలీఫ్ అండ్ చెక్కును అందజేశారు. బాధితుడు లస్మయ్య సీఎం రిలీఫ్ ఫండ్ అందజేసిన బల్మూరి వెంకట్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి మెంబర్ కర్ర భగవాన్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు హకీం, బూత్ అధ్యక్షులు రాజయ్య,దిలీప్,శ్రీనివాస్,నాగరాజు, కొమురయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకోండి..

**- వీణవంక తహసిల్దార్ గుర్రం శ్రీనివాస్..**

**కరపత్రం ప్రతినిధి, వీణవంక, అక్టోబర్ 22.**
వీణవంక మండల తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం పట్టభద్రుల ఓటర్ల జాబితా తయారీలో తీసుకోవలసిన జాగ్రత్తల పై, సూచనలపై తహసిల్దార్ శ్రీనివాస్ బిఎల్ఓ లకు అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మాట్లాడుతూ.. మండల పరిధిలోని డిగ్రీ పూర్తి చేసిన పట్టభద్రులు ఓటర్ నమోదు చేసుకోవడానికి నవంబర్ 6, 2024 వరకు అవకాశం ఉందని, కావున పట్టభద్రులు సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని, పట్టభద్రులు ఓటర్ నమోదు ఆన్లైన్లో, ఆఫ్లైన్లో నమోదు చేసుకోవచ్చుని, తహసీల్దార్ కార్యాలయంలో కౌంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని, డిగ్రీ సంబంధిత పూర్తి ఒరిజినల్ సర్టిఫికెట్లతో,ఫామ్ నింపి డిప్యూటీ తహసిల్దార్ కు ఇచ్చి, ఓటరుగా నమోదు పొందవచ్చని, అలాకాకుండా ఆన్లైన్లో అప్లై చేసుకుని, సంబంధిత బిఎల్ఓ లను సంప్రదించాలని, మండల పరిధిలోని బిఎల్వోలు పట్టభద్రుల ఓటర్ నమోదులో నిర్లక్ష్యం వహించకూడదని, ఓటర్ల సందేహాలకు సమాధానాలు ఇస్తూ, పట్టభద్రుల ఓటర్ల జాబితాను నిష్పక్షంగా తయారు చేయాలన్నారు. ఈ అవగాహన సదస్సులో మండల తహసిల్దార్ గుర్రం శ్రీనివాస్, డిటి నిజాముద్దీన్, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మారెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు రవి, నరసయ్య, రెవెన్యూ సిబ్బంది, బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.



## వరంగల్: సీఐ బాలాజీ వరప్రసాద్ కు అతి ఉత్కృష్ట సేవా పథకం

**కరపత్రం ప్రతినిధి వరంగల్ అక్టోబర్ 22**
వరంగల్ జిల్లా కేంద్రంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులకు పోలీసు శాఖలో ఇచ్చే అతి ఉత్కృష్ట సేవా పతకం వరంగల్ సీసీఎస్ సీఐకి లభించింది. కరీంనగర్ జిల్లాకు చెందిన ఈయన 2002లో ఉద్యోగంలో చేరారు. ప్రస్తుతం సీఐ బాలాజీ వరప్రసాద్ అతి ఉత్కృష్ట సేవా పథకం లభించింది. తాజాగా



అతి ఉత్కృష్ట అవార్డుకు ఎంపిక కావడంతో పలువురు పోలీస్ అధికారులు వారి మిత్రులు అభినందించారు.

# పామాయిల్ సాగుతో అధిక లాభాలను ఆర్జించండి..

**- జిల్లా హార్టికల్చర్ అధికారి పి కమలాకర్ రెడ్డి..**

**కరపత్రం ప్రతినిధి, వీణవంక, అక్టోబర్ 22.**
వీణవంక మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం పామాయిల్ సాగు పై, లోహిత కంపెనీ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా హార్టికల్చర్ అధికారి కమలాకర్ రెడ్డి, లోహియా కంపెనీ సీఈవో సిద్ధార్థ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. రైతులను ఉద్దేశించి జిల్లా హార్టికల్చర్ అధికారి కమలాకర్ రెడ్డి మాట్లాడుతూ... అతి తక్కువ కాలంలోనే తక్కువ పెట్టుబడితో, గణనీయమైన ఆర్థిక అభివృద్ధి సాధించవచ్చునని, సస్యరక్షణ, చీడపీడల నివారణ, పెరుగుదల, సంరక్షణ, కంపెనీ భరిస్తుందని, లోహియా



కంపెనీతో ప్రభుత్వం అందించే సబ్సిడీని పొందవచ్చునని,పామాయిల్ తోటలో అంతర పంటగా ప్రతి, మొక్కజొన్న, కంది, కూరగాయలు, రకరకాల పంటలను పండించుకోవచ్చునని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడ పరిసర ప్రాంతాలైన నూజివీడులో ఎక్కువగా పామ్ ఆయిల్ తోటల సాగు కనబడుతుందని, ఇక్కడ రైతులకు కూడా క్షేత్ర పర్యటన చేయించడం జరిగిందని, రైతులు పామాయిల్ సాగుకు ఆసక్తి ఉన్నట్లయితే మమ్మల్ని సంప్రదించవచ్చునని తెలిపారు. ఈ అవగాహన సదస్సులో హార్టికల్చర్ అధికారి మంజువాణి, లోహియా కంపెనీ మేనేజర్ భరత్,వ్యవసాయ అధికారి గణేష్, వ్యవసాయ విస్తరణ అధికారులు సంగీత, గౌతమి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కరపత్రం తెలుగు దిన పత్రిక
బుధవారం అక్టోబర్ 23 2024

## తెలుగులో డబ్ చేసిన సినిమాకు తమిళ టైటిల్ ఎందుకు?

# తెలుగు గౌరవాన్ని కాపాడాల్సిందే

**తెలుగు సినిమా పరిశ్రమ, అంటే మనందరికీ తెలిసినట్లు టాలీవుడ్ మాత్రమే కాదు , భారతదేశంలో తన చలనచిత్ర ప్రతిభతో మాత్రమే కాకుండా, తెలుగు ప్రజల గొప్ప భాషా, సాంస్కృతిక వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లడంలో కూడా ప్రముఖంగా నిలిచింది. అయితే, ఇటీవలి కాలంలో తమిళ సినిమాల ప్రభావం, తెలుగు చిత్రాలకు తమిళ టైటిల్లను పెట్టడం వంటి పరిణామాలు మన సాంస్కృతిక గర్వాన్ని తగ్గిస్తున్నాయి. దీన్నీ పరిశ్రమ కు చెందిన పెద్దలు,సినిమా పంపిణి దారులు ఎందుకు ప్రోత్సహిస్తున్నారు అనేది ఇక్కడ పెద్ద ప్రశ్న : మన సొంత భాష అయిన తెలుగు భాషను మన సినిమా ప్రపంచంలోనైనా ఎందుకు ప్రోత్సహించడం లేదు? తెలుగు సినిమా పరిశ్రమ మన భాషను రక్షించడంలో ముందుండకపోతే మరెవరు ముందుంటారు? ?**






వ్యాసకర్త: కాసర్ల నాగేందర్ రెడ్డి
అధ్యక్షుడు,బీ ఆర్ ఎస్ ఆస్ట్రేలియా

మొన్న తంగలాన్, నిన్న "వేట్టయాన్ " ,రేపు రాబోతున్న కంగువ తమిళ రీమేక్ సినిమాలు ఏకంగా తమిళ పేరు తోనే తెలుగు లో విడుదల చేయడం, దాన్ని మనవాళ్ళు పోటీలు పడి ఏకంగా కోట్లల్లో కొని పంపిణీ చేయడం,పరిశ్రమ పెద్దలు ఈ సినిమ ప్రమోషన్ ఈవెంట్ లకు ఊకదంపుడు ఉపన్యాసలతో ప్రమోట్ చేయడం దేనికి సంకేతం. సెన్సార్ బోర్డు అసలు ఎం చేస్తుంది, ఏలా తమిళ పేరుతో అనుమతులు ఇచ్చింది? ?తమిళ వాళ్లకు మనమేం చేసిన తెలుగు వాళ్ళు చూస్తారు అనే గర్వమా? ? అదే ఒక తెలుగు సినిమా పేరు తో అక్కడ రీమేక్ చేస్తే నానా యాగి చేసి తమిళ పేరు పెట్టేవరకు అక్కడ విడుదల చేయ నిచ్చేవారు కాదు. అది వాళ్ళ కు తమిళ భాష మీద ఉన్న అభిమానం. మరి మనకేది ఈ అభిమానం.ఒక మంత్రి అక్కినేని నాగార్జున కుటుంబం పై చేసిన చవకబారు విమర్శలకు స్పందించి అక్కినేని కుటుంబం కోసం ఏకమైన తెలుగు పరిశ్రమ, తెలుగు భాష పై జరుగుతున్న దాడిని ఎందుకు ఖండించడం లేదు???

తెలుగు సినిమాల్లో తమిళ టైటిళ్ల వాడకం, లేదా తమిళ సినిమాల ప్రభావం కేవలం భాషా వైవిధ్యం, సాంస్కృతిక మార్పిడి విషయంలో కాదు. ఇది తెలుగుకు ప్రాముఖ్యత ఇవ్వకుండా, దానిని మరొక భాషతో నెమ్మదిగా మార్చే ప్రయత్నం. సినిమా పరిశ్రమ ప్రజాసాంస్కృతికతను, భాషా అభిరుచులను, గుర్తింపును ప్రభావితం చేసే శక్తిని కలిగి ఉంటుంది. తెలుగు చిత్రాల ద్వారా తెలుగుకు ప్రాధాన్యత ఇవ్వకుండా ఇతర భాషలకు అవకాశం ఇవ్వడం వల్ల మన భాషా, సాంస్కృతిక గుర్తింపును తగ్గించడమే అవుతుంది.

తెలుగు భాష ప్రపంచంలోని ప్రాచీనమైన, అందమైన భాషల్లో ఒకటి, దాదాపు వెయ్యేళ్ల సాహిత్య సంప్రదాయంతో వెలుగొందుతున్నది. నన్నయ్య, తిక్కన్న, ఎర్రప్రగడ వంటి మహాకవులు మన భాషా సాహిత్యాన్ని సుసంపన్నం చేశారు. ఈ భాష కేవలం సంప్రదింపులకు మాత్రమే కాదు, ఇది కోట్లాది తెలుగు ప్రజల చరిత్ర, భావోద్వేగాలు, ఆకాంక్షల ప్రతీక. సినిమాలు వంటి మాధ్యమాల ద్వారా భాషకు ప్రాముఖ్యత ఇస్తే, భవిష్యత్ తరాలకు మన భాషా వారసత్వాన్ని అందించవచ్చు. తెలుగు సినిమాలు తెలుగులో టైటిళ్లు వాడితే, మన భాషకు అంత ప్రాముఖ్యతను పునరుద్ధరిస్తాయి.

భాష మన సంస్కృతి యొక్క అత్యంత ప్రధాన సూచిక. తరతరాలుగా తెలుగు ప్రజలు తమ భాషా, సాంస్కృతిక కుఉన్న విశిష్టత తో గర్విస్తున్నారు. అయితే, తెలుగు సినిమాల్లో తమిళ టైటిళ్లను ఉపయోగించడం, లేదా తమిళ ప్రభావం పెరగడం తెలుగు గుర్తింపును క్రమంగా తగ్గించే సూచన. ఇది రెండు భాషల మధ్య పోటీ విషయంలో కాదు, కానీ తెలుగు సినిమాల్లో తమిళం వంటి భాషల ప్రభావం తెలుగు భాషను రెండో స్థానంలో ఉంచే ప్రయత్నం చేయడమే.


సినిమాలు యువత మనసులను బలంగా ప్రభావితం చేస్తాయి. తెలుగు సినిమాల్లో తమిళ టైటిళ్లు తరచుగా వాడటం వల్ల వారికి తమ సొంత భాషపై మమకారం తగ్గిపోవచ్చు. భాష మనకు సంబంధించిన భావోద్వేగాలను, సంస్కృతిని ప్రతిబింబిస్తుంది. సినిమాలు వంటి పాపులర్ మీడియా ద్వారా తెలుగు భాష వాడకం తగ్గిపోతే, భవిష్యత్ తరాలు తమ మూలాలను మరచిపోతారు.

తెలుగు సినిమా పరిశ్రమ మన భాషా, సంస్కృతిని కాపాడటంలో కీలకమైన పాత్ర పోషించాలి. దర్శకులు, నిర్మాతలు, నటులు కేవలం కళాకారులు మాత్రమే కాదు, వారు సంస్కృతికి అంబాసిడర్లు కూడా. తెలుగులో టైటిళ్లు వాడటం, తెలుగు జీవితానుభవాన్ని ప్రతిబింబించే కథలు చెప్పడం ద్వారా భవిష్యత్ తరాలకు మన భాషా, సాంస్కృతిక వారసత్వాన్ని అందించవచ్చు.

ఇంకా, మన సినిమాలు ప్రపంచవ్యాప్తంగా గొప్ప విజయాలను సాధించిన సందరాలేను చూస్తే, తెలుగు భాషా, సాంస్కృతిక అంశాలను గౌరవించేట్టుగా చిత్రాలను తీసినప్పుడు విజయం సాధించినట్లు అర్థం అవుతుంది. బాహుబలి, పుష్ప, ఆర్ఆర్ఆర్ వంటి సినిమాలు ప్రపంచవ్యాప్తంగా ప్రజాదరణ పొందినవే కదా! ఇది తెలుగును గౌరవించడం వాణిజ్యపరంగా కూడా ఎంత విజయవంతమైందో స్పష్టంగా చూపిస్తుంది.

తెలుగు భాష మాట్లాడే మనందరికి మన సొంత భాషను ప్రోత్సహించడం, గౌరవించడం కర్తవ్యమే. అన్ని భాషలను గౌరవించాలి, కాని మన భాషను కనీసం మనమే వెనుకకు నెట్టి పరాయి భాషలకు ప్రాధాన్యత ఇవ్వకూడదు. ఈ విషయంలో తెలుగు సినిమా పరిశ్రమ ముందుండాలి. తెలుగు భాషకు మరింత ప్రాధాన్యత ఇచ్చే విధంగా పరిశ్రమ తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

తెలుగు భాషను ఇప్పుడు గౌరవించకపోతే, భవిష్యత్ తరాలకు ఏదో ఒక భాష మాత్రమే కాకుండా, భాషతో పాటు ఉన్న అనేక అనుబంధాలు కూడా కోల్పోతామన్న విషయం మనం మర్చిపోవద్దు.




## లక్కీ భాస్కర్‌గా వస్తున్న దుల్కర్ సల్మాన్

దుల్కర్ సల్మాన్ కథానాయకుడిగా వెంకీ అట్లూరి తెరకెక్కించిన చిత్రం 'లక్కీభాస్కర్'. అక్టోబర్ 31న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో దుల్కర్ వరుస ఇంటర్వ్యూల్లో పాల్గొంటూ ఆసక్తికర విషయాలు పంచుకుంటున్నారు. తాజాగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తన అనారోగ్యం వల్ల 'లక్కీభాస్కర్' షూట్‌లో జాప్యమైందన్నారు. సినిమాల మధ్య గ్యాప్ ఎక్కువ తీసుకోవడం నాకు నచ్చదు. ఈ ఏడాది మరో రెండు సినిమాలు రిలీజ్ కావాల్సి ఉంది. కానీ, కొన్ని కారణాల వల్ల ఒక సినిమా క్యాన్సిల్ అయింది. మరొకటి చివరి నిమిషంలో వర్క్‌వుట్ కాలేదు. నా అనారోగ్యం కారణంగా 'లక్కీభాస్కర్' షూటింగ్ కూడా ఆలస్యమైంది. ఈ టీమ్ అంతా నాకు ఎంతో సపోర్ట్ చేసింది. దర్శకనిర్మాతల దగ్గర నుంచి లైట్‌మెన్ వరకు అందరూ నన్ను జాగ్రత్తగా చూసుకున్నారు. 'షూటింగ్ ఆపేద్దాం.. ఇంటికి వెళ్లండి' అని చెప్పేవారు. కానీ, అంత పెద్ద భారీ సెట్ వేసి చిత్రీకరణ చేస్తున్నప్పుడు నా కోసం అది ఆగిపోకూడదు కదా.. అందుకే ఎంత నొప్పిగా ఉన్నా షూటింగ్‌లో పాల్గొన్నా' అని దుల్కర్ చెప్పారు. ఈ విషయంపై వెంకీ అట్లూరి మాట్లాడుతూ.. 'సాధారణంగా నటీనటులు 10 గంటలు పని చేయగలరు. కానీ, దుల్కర్ ఒక్కోరోజు 15 గంటల దాకా వర్క్ చేశారు. ఆయన బాధ చూసి మేము ఇబ్బంది పెడుతున్నామేమో అనిపించింది. షూటింగ్ కంటే ఆరోగ్యం ముఖ్యమని ఎన్నోసార్లు చెప్పాం. అయినా వినలేదు. సినిమాపై దుల్కర్‌కు ఉన్న అంకితభావం అలాంటిది. మేమంతా ఒకే కుటుంబంలా ఉంటాం' అని వివరించారు. 'లక్కీభాస్కర్' విషయానికొస్తే.. వెంకీ అట్లూరి దర్శకత్వంలో డ్రామా థ్రిల్లర్‌గా ఇది రూపొందింది. దుల్కర్ టైటిల్ రోల్‌లో కనిపించనుండగా.. మీనాక్షి చౌదరి , అయేషా ఖాన్ కీలకపాత్రల్లో నటించారు. దీపావళి కానుకగా అక్టోబర్ 31న ఈ చిత్రం విడుదల కానుంది. దీని గురించి నిర్మాత మాట్లాడుతూ.. బ్యాంకింగ్ నేపథ్యంలో కుటుంబ భావోద్వేగాలతో నడిచే ఈ చిత్రం ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇస్తుందన్నారు. ఇటీవల విడుదల చేసిన ట్రైలర్ ప్రేక్షకాదరణను సొంతం చేసుకుంది.

## ఆ పేరు పోగొట్టుకోవడానికి రెట్టింపు శ్రమించా



**2014లో టైగర్ ష్రాఫ్ హీరోగా వచ్చిన 'హీరోపంటీ' సినిమాతో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టారు నటి కృతి సనన్. ఆ తర్వాత 'బరేలీ కి బర్ఫీ', 'దిల్‌వాలే' వంటి చిత్రాల్లోనూ నటించి బాలీవుడ్‌లో మంచి నటిగా గుర్తింపు తెచ్చుకున్నారు. అయితే, ఇండస్ట్రీలో 'టైగర్ ష్రాఫ్ హీరోయిన్' అని పిలవడంపై తాజాగా కృతి మాట్లాడారు. సినీ నేపథ్యం లేకుండా వచ్చినందుకు ఇండస్ట్రీలో తనకంటూ గుర్తింపు తెచ్చుకోవడం కోసం ఎంతో కష్టపడినట్లు చెప్పారు."నేను ఎన్ని పెద్ద ప్రాజెక్ట్‌లలో చేసినా 'టైగర్ ష్రాఫ్ హీరోయిన్' అనే పిలిచేవారు. మనకు సినీ నేపథ్యం లేనప్పుడు ప్రేక్షకులు ఇలాంటి పేర్లు పెట్టేస్తారు. 'హీరోపంటీ' తర్వాత నేను నటించిన 'బరేలీ కి బర్ఫీ' దర్శకురాలు అశ్వనీ పిల్లలు కూడా నన్ను ఇదే పేరుతో పిలిచేవారు. ఆ పేరు పోవాలని రెట్టింపు కష్టపడ్డాను. పరిశ్రమలోకి వచ్చాక 'హీరోపంటీ' లాంటి గొప్ప సినిమాలో అవకాశం రావడానికి ఎంతో సమయం పట్టలేదు. దాని కంటే ముందు నేను '1 నేనెక్కడినే'లో నటించా. 'హీరోపంటీ'లో కొత్త వాళ్లు కావాలని మేకర్స్ భావించారు. అప్పటికి నేను బాలీవుడ్‌లో నటించలేదు. అందుకే నన్ను ఎంపిక చేశారు. ఆ తర్వాత తెలుగు సినిమాలు చేసినప్పటికీ బాలీవుడ్ హీరోయిన్‌గానే గుర్తింపు వచ్చింది' అని కృతి సనన్ అన్నారు. కృతిసనన్ నటిగా కెరీర్ ఆరంభించి పదేళ్లు అవుతోంది. 2014లో విడుదలైన '1 నేనొక్కడినే'తో ఆమె హీరోయిన్‌గా తెరంగేట్రం చేశారు. ఈ దశాబ్దకాలం నుంచి తెలుగు, హిందీ భాషల్లో వరుస సినిమాలు చేస్తూ ఆకట్టుకుంటున్నారు. 2021లో విడుదలైన 'మిమీ'కి గాను ఉత్తమ నటిగా ఆమె జాతీయ అవార్డును సొంతం చేసుకున్నారు. ప్రస్తుతం పలు ప్రాజెక్ట్‌లకు నిర్మాతగానూ వ్యవహరిస్తున్నారు.**